# నిరుపేదలకు సర్కారు చేయూత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి (ఫైల్)

మిడ్జిల్, అక్టోబర్ 3 : ప్రజారోగ్యానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎంసహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నది. పేద, మధ్య తరగతి వారికి వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్నది. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది. అపద సమయంలో ఆర్థిక స్థోమత లేక అనారోగ్యం బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో చేకూర్చేందుకు సర్కారు దోహదపడుతున్నది. వైద్య ఖర్చుల కోసం సీఎంసహాయనిధి పథకం కింద సాయం అందజేస్తున్నది. ఒకప్పుడు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ప్రజలకు డబ్బులు వస్తాయన్న ఆశ ఉండేది కాదు. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వందలాది బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యేలు సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్నారు. ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకొని ఆర్థిక భారం పడిన పేదలకు అండగా నిలుస్తున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వత ఇప్పటి వరకు మండలంలో 4వేల మందికి రూ.25కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధితులకు అందజేశారు.

### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వం హాయంలో సీఎం సహాయనిధి పథకం ఉన్నదని తెలిసేకాదు. ఎవరో ఒకరూ తెలిసిన వారు సీఎంసహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే తక్కువ సహాయం అందేది. కానీ తెలంగాణ ఏర్పాడిన తర్వాత వందలాది బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యేలు సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహాకరంతో మండలంలో పార్టీలకతీతంగా సంక్షేమమే పథకాలు ఏదో ఒక్క రూపంలో ప్రతి ఇంటికి అందుతున్నాయి. తెలంగాణ ప్రభ్వుతానికి ప్రజలు రుణపడి ఉండాలన్నారు.

**- శశిరేఖ, జెడ్పీటీసీ, మిడ్జిల్**

### ఎంతో ఉపయోగకరమైన పథకం



మాది మిడ్జిల్ మండలం బై రంపల్లి గ్రామం. నాకు బ్రేయిన్ టూమర్ సమస్య ఉంది. ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకోవడం కోసం డబ్బులు లేకపోవడంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వద్ద నా అనారోగ్య సమస్య, చిక్సితకు అయ్యే ఖర్చు వివరాలు ఇచ్చాను. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటనే చిక్సిత కోసం రూ.3.50 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. ఇది చాలా గొప్ప విషయం, ఈ పథకం ఎంతో ఉపయోగకరమైంది. పేద, మధ్య తరగతి వారికి ఎంతో ఆసరాగా ఉంటుంది. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

**- శివప్రసాద్, బైరంపల్లి**

### ఆపద సమయంలో అండగా..



కాలికి ప్రై వేట్ దవాఖానలో వైద్య చికిత్స చేయించుకున్న. దాదాపు రూ.3లక్షల వరకు ఖర్చు అయింది. సీఎంసహాయనిధి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న. రూ.65వేల సీఎం సహాయనిధి పథకం ద్వారా నిధులు మంజూరయ్యాయి. చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి అపద సమయంలో అండగా నిలిచింది. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.

**- అంజమ్మ, మిడ్జిల్**

## జూనియర్ లైన్‌మెన్లకు సన్మానం



జూనియర్ లైన్‌మెన్లను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

నవాబ్‌పేట, అక్టోబర్ 3 : తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చి విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్లుగా ఎంపికైన వివిధ గ్రామాలకు చెందిన యువకులను ట్రాన్స్‌కో సిబ్బంది గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. నవాబ్‌పేటకు చెందిన లక్ష్మణ్, రాములు, బాలరాజ్‌ను ట్రాన్స్‌కో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, సిబ్బంది పూలమాల, శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా జూనియర్ లైన్‌మెన్లుగా ఎంపికైన యువకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నియామకాలతోనే తమకు ఉద్యోగం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాండునాయక్, రామకృష్ణ, శ్రీనివాసులు, కుమార్, యాదయ్య, శ్రీను, రవికుమార్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్ల పనులను పరిశీలన



డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, అక్టోబర్ 3 : పట్టణంలోని నర్సింగాపూర్‌లో కొత్తగా నిర్మిస్తున్న 24 డబుల్‌బెడ్రూం ఇండ్ల పనులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేర కు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి పనులు సక్రమంగా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు పనుల ను పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు సత్యనారాయణ, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థికి నగదు ప్రోత్సాహం

బాలానగర్, అక్టోబర్ 3 : మండలంలోని పెద్దరేవల్లి గ్రామానికి చెందిన పూజ ఎంబీబీఎస్ చదువు కోసం గ్రామానికి చెందిన సాధువెంకట్‌రెడ్డి రూ.10వేలు, వైస్ ఎంపీపీ వెంకటాచారి రూ.10వేలు మంగళవారం మండల కేంద్రంలో విద్యార్థినికి నగదును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నవాబ్‌పేట, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ అనంతయ్య, ఎంపీడీవో శ్రీలత మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందనిన్నారు. ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కోరారు. సమావేశానికి గైర్హాజరయ్యే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీపీ అనంతయ్య పేర్కొన్నారు.

## 6లోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలి

- బతుకమ్మ చీరలను రెండు రోజుల్లో పూర్తి చేయాలి
- అధికారులతో కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 3 : ఈనెల 6వ తేదీలోగా సీఎం కేసీఆర్ కిట్స్ పంపిణీ చేయాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయం నుంచి వీసీ ద్వారా మండల అధికారులతో మాట్లాడారు. నేటి నుంచి బతుకమ్మ చీరలను పంపిణీ చేసి రెండు రోజుల్లో పూర్తాయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గం కేంద్రం, మండల కేంద్రంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శాసన సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 369 స్పోర్ట్స్ కిట్స్ వచ్చాయని, వీటన్నింటినీ మండల పాంట్లను పంపించామన్నారు. క్రీడా ప్రాంగణం ఉన్న ప్రతి గ్రామానికి 4 రకాల క్రీడా సామగ్రి వచ్చిందని, అందులో క్రికెట్ కిట్ తోపాటు స్పోర్ట్స్‌కు సంబంధించిన సామగ్రి 75 రకాల టీషర్ట్స్‌తో కూడిన కిట్టుతోపాటు 6 డంబుల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అన్ని కలిపి 23వస్తువులు ఉన్నాయని, ముందుగా క్రీడా ప్రాంగణం ఉన్న అన్ని గ్రామాల్లో వీటిని పంపిణీ చేయాలన్నారు. బతుకమ్మ చీరలు 3 లక్షలు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 2లక్షల 68వేల చీరలు వచ్చాయని తెలిపారు. త్వరలో ప్రారంభంకానున్న అల్పాహారం పథకానికి సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలను గుర్తించాలని 'మన ఊరు–మనబడి' పనులు పూర్తి అయి, డైనింగ్ హాల్, తాగునీరు, అన్ని సౌకర్యాలు ఉన్న పాఠశాలను ఎంపిక చేసి శాసన సభ్యుల సమ్మతి తీసుకొని ప్రారంభానికి అసవరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గృహలక్ష్మి పథకంపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి కలెక్టర్, డీఆర్డీవో యాదయ్య, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డీఈవో రవీందర్, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి భాస్కర్, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 3 : మహబూబ్‌నగర్ పట్టణంలో 220/132కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు ఉన్నందున పట్టణంలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ అనంతయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## మభ్యపెట్టి తీసుకోవాల్సిన అవసరం లేదు



పర్వతాలును బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

భూత్పూర్, అక్టోబర్ 3 : బీఆర్ఎస్ పార్టీలోకి మభ్యపెట్టి తీసుకోవాల్సిన అవసరం లేదని మండల మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన కుమ్మరి పర్వతాలు సోమవారం అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మండలంలోని గోపన్నపల్లి గ్రామానికి చెందిన ఉత్తన్న స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరారు. సోమవారం రాత్రే కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కుమ్మరి పర్వతాలు, ఉత్తన్నకు మళ్లీ కాంగ్రెస్ కండువాను వేశారు. తిరిగి మంగళవారం వారు బీఆర్ఎస్ నాయకులుతో కలిసి భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ ఇంట్లో తిరిగి బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఉత్తన్న మాట్లాడుతూ నేను దివ్యాంగుడిని ప్రభుత్వ పథకాలకు ఆకర్శితుడినై బీఆర్ఎస్‌లో చేరానన్నారు. అదేవిధంగా కుమ్మరి పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నా స్నేహితుడు ఉన్నాడని కలవడానికి వెళ్తే కాంగ్రెస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి కండువా వేశాడని, కాంగ్రెస్ పార్టీలో నేను ఎప్పుడూలేను అని ఇప్పుడు కూడా కాంగ్రెస్‌లోకి పోనని తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, నాయకులు సత్యనారాయణ, రమేశ్‌చందర్, అశోక్‌గౌడ్, నర్సింహారెడ్డి, చెన్నయ్య, శివయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


**Before the Hon'ble Arbitrator /**
**Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.353 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
R. Anuradha and others ... **Opponents**

To
**NOTICE**

1) R. Anuradha W/o N. Kurumanthi Reddy, aged 30 years, Occ: Beautician, R/o H.No.1-86/1, Battupally(V), Boothpur (M), Mahabubnagar (D)
4) C. Mahender Reddy, S/o C. Nagi Reddy, aged 31 years, Occ: Asst. Manager, O/o Kotak Mahendra B ank Pvt. Ltd., at Mahabubnagar town R/o H.no.1-48, Karvena (V), Boothpur (M), Mahabubnagar (D)
5) N. Kurumanthi Reddy, S/o N. Thimma Reddy, aged 30 years, Occ: ICICI Bank Executive, at Mahabubnagar, R/o H.No.2-79, Buneed (V), Madhur (M), Mahabubnagar Dist.

**Opponents**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **07-10-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING**
Affiliated to JNTUH, Approved by AICTE& Govt. of Telangana.
Dharmapur, Mahabubnagar-509 001
(Non-Minority) web : www.jpnce.ac.in

**CATEGORY 'B' NOTIFICATION FOR M.TECH ADMISSIONS FOR 2023-24**

Course – M.Tech (DSCE)
Intake – 18 | Seats - 05

The last date for submission Applications is **Date: 06-10-2023.** Admissions will be made as per the guidelines of Telangana State Council of Higher Education. Tuition Fee for Rs. 57,000/-.
**Contact : 8886680025/12**
Date : 03.10.2023 **Sd/- PRINCIPAL**

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-AII

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**
★ I, **ABDUL HAFEEZ KHAN,** S/o: **GULAM RASOOL KHAN,** Passport No : **X 8410142,** R/o: 24-134, Fazal Banda, Badepally, Jadcherla, Mahabub Nagar - 509301, Changed my name as **MOHAMMED ABDUL HAFEEZ KHAN**
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794